DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా | శుక్రవారం నవంబర్ 14, 2025

## భావితరాలకు మనం అందించే అతి గొప్ప ఆస్తి విద్య

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కేజీబీవీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ అందించేందుకు కృషి
- కొక్కిరేణి గ్రామంలో 7 కోట్ల 21 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు

12 లో





10 లో

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తా
- మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తా
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







# తగ్గేదేలే

## ఎవడడ్డొచ్చిన ఆపేదే లేదు

- బరాబర్ టికెట్లు అమ్ముడే
- లక్కీ డ్రా ను తీసుడే
- అన్ని సర్దుబాటు చేసుకున్నాకే రంగంలో కి
- అధికారులకు ముట్టాల్సినవి ముట్టాయి
- నాయకులకు ఇవ్వాల్సింది ఇచ్చేసాం
- అసలు టిక్కెట్లు అమ్మి పెడుతున్నదే వాళ్ళు
- 20 టిక్కెట్లు అమ్మితే ఐదు టిక్కెట్ల పైసలు వారికే
- ఇక్కడ లక్కీ డ్రాను అడ్డుకునేంత లేదు
- అనుకున్న టైంలోనే లాటరీ ప్రక్రియను పూర్తి చేస్తాం

చట్టబద్ధతలేని లాటరీ నిర్వహణ విషయంలో నిర్వాహకులు బరితెగించేశారు. కాళేశ్వరం కేంద్రంగా ఓ కన్వెన్షన్ హాల్ ను లక్కీ డ్రా పేరుతో లాటరీ తీసేందుకు హాల్ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా లాటరీ నిర్వహిస్తూ కన్వెన్షన్ హాలును విక్రయించే చర్యల్లో భాగంగా అడ్డదారి వ్యవహారానికి శ్రీకారం చుట్టిన అక్రమార్కులు తగ్గేదే లేదు అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. లాటరీ నిర్వహణ విషయంలో బరితెగింపు ధోరణితోనే ఉన్నారు. కాళేశ్వరంలోని దాదాపు అధికారులంతా ఈ లాటరీ పేరుతో వచ్చిన మామూళ్లను జేబులో వేసుకొని చట్టం విరుద్ధంగా చేపడుతున్న లక్కీ డ్రాను నియంత్రించేందుకు దోబూచులాట ఆడుతున్నారు. తూతు మంత్రం చర్యల ద్వారా కాలయాపన చేస్తూ లాటరీ నిర్వహణకు అవినీతి అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఓ పక్క అడ్డదారి పనులు చేస్తూనే మరోవైపు లాటరీ నిర్వాహకులు తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తూ పోతున్నారు.. అవినీతి అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని వారిని మామూళ్ల మత్తులో దించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాటరీ నిర్వాహకులపై విమర్శలు వెలుతున్నాయి.

డిడి 9 వార్త భూపాలపల్లి బ్యూరో

2 లో

## కను సైగల్లోనే ఒప్పందాలు

- విత్తనాల సరఫరాలో దళారుల చేతులలో డీలర్లు ప్రజల నుండి వస్తున్న ఆరోపణలు
- ఆఫర్ల, మత్తులో రైతుల నడ్డి విరిస్తున్న డీలర్లు
- లబోదిబో అంటున్న రైతన్నలు

7 లో

## స్పష్టతలేని పనులు!

- అధికారుల్లో కొట్టొచ్చినట్లు నిర్లక్షబావం
- గడువులోపు పనులు పూర్తయ్యేనా?
- ఆర్ డబ్ల్యూ ఎస్ పనులైతె అందరి అడుగుజాడల్లో ఉండె

5 లో



### పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా

## ఇందిరమ్మ ఇళ్లు

- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ
- 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- మంత్రి శ్రీధర్ బాబు

9 లో

## వీధి కుక్కల స్వైర విహారం

### చర్ల రోడ్డులో హడల్!

- విద్యార్థులు, బైకర్లకు భద్రత కరువు
- పాఠశాల పరిసరాల్లో సంచారం
- దాడులతో భయాందోళన..
- కోర్టు ఆదేశాలున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు
- ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూపు
- పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

12 లో








# తగ్గేదేలే

## ఎవడడ్డొచ్చిన ఆపేదే లేదు

## బరాబర్ టికెట్లు అమ్ముడే .. లక్కీ డ్రా ను తీసుడే

- అన్ని సర్దుబాటు చేసుకున్నాకే రంగంలో కి
- అధికారులకు ముట్టాల్సినవి ముట్టాయి
- నాయకులకు ఇవ్వాల్సింది ఇచ్చేసాం
- అసలు టిక్కెట్లు అమ్మి పెడుతున్నదే వాళ్ళు
- 20 టిక్కెట్లు అమ్మితే ఐదు టిక్కెట్ల పైసలు వారికే
- ఇక్కడ లక్కీ డ్రాను అడ్డుకునేంత లేదు
- అనుకున్న టైంలోనే లాటరీ ప్రక్రియను పూర్తి చేస్తాం




**డిడి 9 వార్త భూపాలపల్లి బ్యూరో :** పాలపల్లి జిల్లా కాలేశ్వరం కేంద్రంగా లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న అనైతిక వ్యవహారం వివాదాస్పదంగా మారుతుంది. ఓ కన్వెన్షన్ హాల్ లాటరీ పద్దతిలో విక్రయించేందుకు గాను 2500 మందిని ఈ అనైతిక వ్యవహారంలో బాధ్యులను చేస్తున్నారు. ఒక్కోటి టిక్కెట్ ధరను రూ. 5000గా నిర్ధారించి రూ. 1.25 కోట్లకు విక్రయించే పనిలో పడ్డ లాటరీ నిర్వాహకులు వ్యవహరిస్తున్న బరితెగింపు ధోరణి పట్ల అధికారులు మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తా విస్తుందివిస్తుంది

### ఎవడడ్డుపడ్డ లాటరీ ఆగదు

రూ. 1.25 కోట్లను రాబట్టుకునే ప్రయత్నంలో భాగంగా లక్కీ డ్రా పేరుతో సాగుతున్న లాటరీ తంతుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు మరింత బరితెగిస్తున్నారు. ఆరు నూరైనా టికెట్ల విక్రయాలు సాగుతాయని లాటరీ ప్రక్రియ ఎట్టి పరిస్థితుల్లో ఆగదని అనుకున్న టైంలోనే లాటరీ తీస్తామంటూ ప్రగల్బాలు పలుకుతున్నారు. అధికారులను రాజకీయ నేతలను ప్రశ్నించే శక్తులను ముందుగానే సరిచేసుకొని వారితో మాట్లాడకే లాటరీ వ్యవహారానికి శ్రీకారం చుట్టినట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. ఎవరికి ఇవ్వాల్సింది వారికి ఇచ్చేసామని లాటరీని ఆపే సాహసం ఎవరు చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఎవరిని ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం తూతూ మంత్రం ఫార్ములానే అనుసరిస్తారని వాళ్ల గుద్ది మరీ చెబుతున్నారు. ఎవరికి ఏమి ఇవ్వాలో అన్ని ఇచ్చాకే ఈ తతంగానికి శ్రీకారం చుట్టామని ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారి బండారాలు బయటపెడతామంటూ నిర్వాహకులు తెగించి మాట్లాడుతున్నట్లుగా సమాచారం..

### టికెట్ల విక్రయ బాధ్యతలు వారికే

చట్టబద్ధతలేని లాటరీ టిక్కెట్ల విక్రయాల్లో ఏకంగా ప్రభుత్వ ఉద్యోగులే ఉండడం విశేషం. నిర్వాహకులకు టికెట్ల విక్రాల ద్వారా వచ్చే కమిషన్ కోసం అవినీతి ఉపాధ్యాయులు ఉద్యోగులు ఉమ్మడి వరంగల్ కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాలతో పాటు పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర సైతం టిక్కెట్ల ను విక్రయించడం విశేషం. ప్రశ్నించే శక్తులకు సైతం ఇందులో వాటాలు ఉన్నట్లుగా సమాచారం. 20 లాటరీ టికెట్లు ఉన్న బుక్ ను విక్రయిస్తే అందులో ఐదు టికెట్టుకు సంబంధించిన డబ్బులు విక్రయించిన వారికి ఇచ్చేలా ఒప్పందం చేసుకొని ఆ దిశగా టిక్కెట్ల విక్రయాలను వేగంగా అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు ఇప్పటికే 60 శాతానికి పైగా లాటరీ టికెట్లను అమ్మేసినట్లు సమాచారం. అనుకున్న సమయానికి అన్ని టిక్కెట్లు విక్రయించి లాటరీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేస్తామని ధీమాను నిర్వాహకులు వ్యక్తపరచడం అధికారుల పనితీరులో డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తుంది







### లాటరీ నిర్వహణ చట్ట విరుద్ధం.. కాళేశ్వరం ఎస్సై

లాటరీలు లక్కీ డ్రా లు నిర్వహించడం చట్ట విరుద్ధమని కాళేశ్వరం ఎస్సై పేర్కొన్నారు. ఓ కన్వెన్షన్ హాల్ కు సంబంధించి విక్రియాల కోసం లక్కీ డ్రా లు నిర్వహిస్తున్నట్లుగా వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే నిర్వాహకులను హెచ్చరించడం జరిగిందన్నారు. మళ్లీ అదే తంతు కొనసాగుతున్నట్లుగా ప్రచారం కావడంతో నిర్వాహకులను పిలిచి లాటరీ బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకొనునట్లు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు









# మంత్రి సీతక్కను కలిసిన మధ్యాహ్నం భోజన కార్మికులు

- **రూ.10 వేలు వేతనం చెల్లించాలి**
- **ప్రభుత్వ చర్యలతో రోడ్డున పడనున్నామని సీతక్కకు వేడుకోలు**
- **సానుకూలంగా స్పందించిన మంత్రి**
- **అధికారులతో ఫోన్లో మాట్లాడి న సీతక్క**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో**

బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు మంత్రి సీతక్కని మధ్యాహ్న భోజన కార్మికులు క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులను తొలగించడంలో భాగంగా హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ అక్షయపాత్ర కు ధారాధక్తం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దాని మూలాన వేలాది మంది వంట కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని, అది రద్దు చేయాలని మంత్రి ని కోరడం జరిగినది, దానికి మంత్రి అలా జరగదు అని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, దానితోపాటు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దాన ప్రకారం రూపాయలు 10,000 వేతనాలు చెల్లించాలని, మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇస్తున్న ధరలకు పొంతనలేనందున సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని, లేదా ప్రతి విద్యార్థికి 25 రూపాయలు మెనూ ఛార్జి చెల్లించాలని, అప్పటివరకు కార్మికులను రెండు కూరలు వండాలని, మూడు గుడ్లు తప్పనిసరి ఇవ్వాలని అధికారులు చేసే ఒత్తిడిని ఆపించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ తోని, అలాగే విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తోని ఫోన్లో మాట్లాడి కార్మికులను ఇబ్బందుల గురి చేయకుండా, వెంటనే వారికి రావలసిన పెండింగ్ బిల్లులు, ప్రధానంగా అల్పాహారానికి సంబంధించిన బిల్లులు, వెంటనే చెల్లించే విధంగా ఫైల్ తయారుచేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేయడం జరిగినది. నా దగ్గరకు ఈరోజు 200 మంది కార్మికులు రావడం జరిగింది. ఆ సమస్యలను నేను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్ పాషా, అలాగే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సామల రమ, గున్నాల రాజకుమారి, మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్,, గోవిందరావుపేట్,, తాడువాయి, ఏటూరు నాగారం, మంగపేట, వెంకటాపురం, వాజేడు , నాయకులు పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, మాల గాని కమల, పౌర రాధ, అంకం పద్మ, ముద్దబోయిన భారతి, సామ సమ్మక్క, రాజకుమారి, గుండ్రెడ్డి శ్రీనివాస్,, భవాని, శోభ, అమృత, సుగుణ, స్వరూప,, భాగ్య, ఆసరి లక్ష్మి పాల్గొన్నారు.





# దరఖాస్తుల పరిష్కారం లో జాప్యం చేయద్దు

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి బ్యూరో**
**నవంబర్ 13 (డి డి 9 వార్త )**



భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లో ప్రగతి రాకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసిల్దారులకు చార్జెస్ ఫ్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారం లో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శనివారం నాటికి పూర్తిచేయాలని, రేయింబవళ్లు పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దరఖాస్తులు పరిష్కారంపై ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నదని, ప్రతి వారం సిసిఎల్ఏ సమీక్ష నిర్వహిస్తున్నారని జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో పూర్తి చేస్తామని చెపుతున్నారు కానీ ఇంకా పెండింగ్ ఉన్నాయని కారణాలు చెప్పొద్దని అన్నారు. దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బిసి ల ధర్మపోరాట దీక్ష

- **మద్దతు తెలిపిన పలు పార్టీల నేతలు:**

**మణుగూరు.నవంబర్13**

బిసి లకు 42%రిజర్వేషన్స్ పెంచాలని రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు బిసి జాయింట్ యాక్షన్ కమిటీ(జె ఎ సి)ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను కొనసాగించారు. 42%రిజర్వేషన్ పెంచాలని మణుగూరు లో దీక్ష చేపట్టిన బిసి సంఘాలకు మాల మహానాడు సంఘ నాయకులు, మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.








# మేడారం జాతరకు 3,800 బస్సులు

- **మంత్రి పొన్నం ప్రభాకర్!**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణలో రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మేడారం మహాజాతరకు కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చి వనదేవతలకు మొక్కులు సమర్పించుకుం టారు. ఈ నాలుగు రోజులు మేడారం జన సంద్రం అవుతుంది. దక్షిణాది కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరకు సమయం ఆసన్నమవుతోంది. వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరి 28 నుంచి 31వరకు మేడారం జాతర జరగనుంది. ఈ క్రమంలో తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ,సర్కార్ మేడారం జాతర కోసం సర్వ సిద్ధం చేస్తోంది. రోడ్ల అభివృద్ధి, భక్తులకు కావాల్సిన వసతులు కల్పించేందుకు ఇప్పటికే భారీగా నిధులు విడుదల చేసింది. అలానే మేడారం వెళ్లే భక్తులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది.భక్తుల కోసం ఏకంగా 3,800 బస్సులను నడపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈక్రమం లో గురువారం సచివాలయంలో ఆర్టీసీ ఉన్నంత అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.



# న్యాయవాది ని అవమానించారు

- **మణుగూరు బార్ అసోసియేషన్**

**మణుగూరు నవంబర్13, డీడీ9 వార్త,**

నిర్మల్ జిల్లా కోర్టు లో న్యాయవాది వాహనం పై పోలీసుల విపరీత ధోరణి హేయమైన చర్య అని మణుగూరు బార్ అసోసియేషన్ ఖండించింది. కక్షి దారుడిని కోర్టులో ప్రవేశ పెట్టే తన వృత్తిధర్మంలో విధులను ఆటంకపరచి, యూనిఫామ్ ను చూసుకుని న్యాయవాది వాహనం ను ధ్వంసం చేసి ,భయానక వాతావరణం సృష్టించి, చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే దురుసుగా ప్రవర్తించారని అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- **ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**పెద్దపల్లి, నవంబర్ 13(డిడి9 వార్త):**

సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యంతో చర్చలు జరిపి తగిన చర్యలు తీసుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ఏఐటియుసి కట్టుబడి ఉందని తెలిపారు. గత ఆరేళ్లుగా స్ట్రక్చర్ సమావేశాలు జరగక సమస్యలు పేరుకుపోయాయని, ఇటీవల జరిగిన చర్చల్లో పలు అంశాలు పరిష్కారమయ్యాయని వివరించారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీలో యూనియన్ సభ్యులను చేర్చడం ద్వారా స్వంత ఇంటి పథకం అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. అదేవిధంగా మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్, సూపర్‌వైజర్‌లకు సర్ఫేస్‌లో తగిన ఉద్యోగాల కల్పనకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. నిలిచిపోయిన మెడికల్ బోర్డు సమావేశాలను తిరిగి ప్రారంభించేందుకు కూడా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. మెడికల్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు ఈ నెల 16న కొత్తగూడెంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. డిస్మిస్ అయిన కార్మికులకు మరోసారి అవకాశం ఇవ్వాలని, అలాగే ఏ గ్రేడ్ సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఎగ్జిక్యూటివ్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలన్న ఏఐటియుసి ప్రతిపాదనపై యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. ప్రతి స్ట్రక్చర్ సమావేశంలో పది డిమాండ్లు పెడితే మూడు నాలుగు సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అన్ని డిమాండ్లకు ఒక్కసారిగా పరిష్కారం సాధ్యంకాదని, దశలవారీగా సాధించేందుకు కృషి చేస్తున్నాం అని సీతారామయ్య పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం పోరాడుతున్న ఏఐటియుసిపై కొంతమంది అనవసర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కార్మికులను తప్పుదోవ పట్టించే సంఘాల మాటలు నమ్మొద్దు. ఏఐటియుసి ఎప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాజ్యాంగ సవరణ ద్వారానే రిజర్వేషన్లు కల్పించాలి

- **బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి!**
- **సీఎం వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి!**
- **బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్!**
- **బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా!**



**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారానే కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో పొందపరచాలని బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బీసీ జేఏసీ పిలుపులో భాగంగా ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించడానికి తీసుకువచ్చిన రెండు బిల్లుల తో పాటు ఆర్డినెన్స్ ను సైతం హైకోర్టు కొట్టివేసిందని, న్యాయస్థానాల్లో బీసీ బిల్లులు నిలువని తెలిసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు.రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఏకైక మార్గమని,అందుకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బిసి ఉద్యమానికి మద్దతు పలకాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, వడ్డెర సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తురక వీరబాబు, బీసీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సారయ్య, బీసీ జేఏసీ జిల్లా నాయకులు గుండమీది వెంకటేశ్వర్లు, డిబీఎఫ్ జిల్లా నాయకుడు బొచ్చు సాంబయ్య, బీసీ జేఏసీ మండల అధ్యక్షుడు రాణా ప్రతాప్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, బీసీ జేఏసీ జిల్లా సహాయ కార్యదర్శి కొండి సదానందం, జిల్లా నాయకులు దూడబోయిన శ్రీనివాస్ యాదవ్, సతీష్, మహిళా నాయకులు కవిత, లక్ష్మి, సరోజన పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు తీవ్ర అన్యాయం

- **సొసైటీ హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్..**
- **పినపాక గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్...**

**మణుగూరు/ నవంబర్ డి డి 9 వార్త (ప్రతినిధి).**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా తాడిచెట్టు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ సోదరులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 170 యాక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత గౌడ సోదరులు తమ సొసైటీ హక్కులను కోల్పోయి, ప్రభుత్వ సబ్సిడీలు మరియు ప్రమాద బీమా 50 సంవత్సరాలు నిండినటువంటి గౌడులకు పెన్షన్ వంటి ప్రయోజనాల నుండి దూరమయ్యారని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గౌడ సోదరులు తాడిచెట్టు పైనే తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, చెట్టు పైనుండి పడిపోయి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి వికలాంగులుగా మారిన వారికి ప్రభుత్వ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని వారు తెలిపారు. సేఫ్టీ కిట్లు మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు



దులుపుకుంటున్నారు ఏజెన్సీ ప్రాంతంలోని గీతా కార్మికుల గౌడ సొసైటీలు లేనందున ప్రమాద బీమా నిధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బార్‌షాప్ టెండర్లలో గౌడ సోదరులకు 15 శాతం కేటాయించినప్పటికీ, ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాపులకు టెండర్లు వేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు కూడా బార్ షాప్ టెండర్లను అవకాశం కల్పించాలని గౌడ సోదరులు కోరుతున్నారు ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు న్యాయం జరగాలంటే సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి, ప్రమాద బీమాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి," అని కొంపెల్లి మల్లేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

# ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండండి

- **రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరగా సమర్పించాలి.**
- **అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ )**

**భూపాలపల్లి నవంబర్ 13( డి డి9 వార్త)**



వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కోసం రైస్ మిల్లర్లు అందరూ బ్యాంక్ గ్యారంటీలు సమర్పించి సిద్ధంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు మిల్లర్లు తక్షణమే బ్యాంకు హామీలు ( బ్యాంక్ గ్యారంటీలు ) సమర్పించాలని సూచించారు. ధాన్యం రవాణా, ఎండబెట్టడం, తూకం ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకం రాకుండా మిల్ పాయింట్ల వద్ద తగినంత మంది కార్మికులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లర్లు సమయానికి అన్‌లోడింగ్ చేసి కొనుగోలు కార్యకలాపాలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లైస్ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల

- **రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా**

**పాలేరు నవంబర్ 13 డిడి9 వార్త**

కూసుమంచి పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు జరిగింది.ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ లో గోవిందరావుపేట మండలానికి ప్రాతినిధ్యం

**గోవిందరావుపేట, నవంబర్ 13డిడి 9( వార్త)**

కల్లు గీత కార్మిక సంఘం కొత్త జిల్లా కమిటీ లో గోవిందరావుపేట మండలం నుండి ఇద్దరు నాయకులు చోటు దక్కించుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా రుద్రబోయిన మల్లేష్ గౌడ్ (గోవిందరావుపేట), జిల్లా కమిటీ సభ్యునిగా వచ్చావాయి సారయ్య గౌడ్ (చల్వాయి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 8న జరిగిన కేజీకేస్ జిల్లా మహాసభలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రుద్రబోయిన మల్లేష్ గౌడ్, వచ్చావాయి సారయ్య గౌడ్ మాట్లాడుతూ — "కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం. మా మీద విశ్వాసం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా గౌరవాధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గార్లకు మరియు గీత కార్మికులకు ధన్యవాదాలు" అని తెలిపారు.



# స్పష్టతలేని పనులు,,?!!

- **అందుకనేమో మంత్రులు మండిపడ్డారు,,**
- **అధికారుల్లో కొట్టొచ్చినట్లు నిర్లక్షబావం,,**
- **గడువులోపు పనులు పూర్త యెనా,,?**
- **ఆర్ డబ్ల్యూ ఎస్ పనులైతె అందరి అడుగుజాడల్లో ఉండె**
- **కోట్లువెచ్చించినా భక్తులకు పాట్లుతప్పవేమొ,**



**ఏటూరునాగారం ఏజెన్సీ డిడి9వార్త (నవంబర్ 13)**

అదెనిర్లక్షం అదే ఆలసత్వం స్పష్టత లేకుండా పోయిందనె ఆరోపనలకు తావిస్తున్నాయి .భక్తులరద్దీపెరుగుతుంది, ఆదివారమైతె మహజాతరకు వచ్చినట్లు వచ్చారు, గద్దెల ఆవరణం అంతాకిటకిటలాడింది మంత్రులు ఎంతస్పష్టంగా గతసమీక్షలొ ఆదేశించారు, మళ్లీనెలకు వచ్చెసరికి కొంచెం తప్పా కాంట్రాక్టర్లు నిర్లక్షపు బాటలోనె నడుస్తున్నారు, గద్దెలపనులు తప్పా మిగతాపనులు నత్తనడకన ఉన్నాయి ఆర్ డబ్ల్యూ ఎస్ పనులైతె చూద్దాం లె చేద్దాంలే అన్నట్లు గానే ఉన్నాయి, రోడ్డువిస్తరణపనులు కుడా ముందుకుసాగక పోవడంలొ నిలబడ్డాయనె అంటున్నారు. సమీక్షసమావేశంలొ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రణాళికలు ఉన్నవిధంగా లేకపోవడం ఆగ్రహనికి గురైమండి పడ్డారు, నిదులు మంజురైనప్పటికి పనుల్లొ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది, పనులకొసం తెచ్చిన ఇసుక,మొరం,ఎక్కడివక్కడె గాలికివదిలేసినట్లుగా ఉన్నాయి, ఓకవైపు కాంట్రాక్టర్లు, మరోకవైపున పనులుచేసెందుకు గైడు లైన్స్ సూచించే అధికారులు కుడమందహస్తంగా ఉంటున్నారనె విమర్సలు వెలువడుతున్నాయి. గతంలొజాతరపనులు చేపట్టాలంటె 10 రోజులు ఉండగానే ప్రారంబించేది. కాని శాశ్వతంగా ఉండునట్లుగా పనులు ఉండాలె నాణ్యతగా చేయాలని ఆదేశించారు, ఈక్రమంలొ కాంట్రాక్టర్లకు కష్టంగక అనిపిస్తుంది, అదేభాటలొ అధికారులు వెంబడించడం ఏమాత్రం పనుల్లు ముందుకు సాగడం లేదంటున్నారు కొద్దొ, గొప్పొ గద్దెలపనులు సాగాయి, మిగతావన్ని కుడా పాతబాటలొనె నడుస్తున్నాయి, ఇప్పటికైనా పరువు నిలబెట్టుతారొ లేదొ సందేహలువస్తున్నాయి, రాత్రింభవళ్లు చేస్తెనె పురోగతిలోకి వస్తాయని సి ఎం ముందు చెప్పకనె చెప్పారు, గతంలొవలె నడవటం అధికారులకు, కాంట్రాక్టర్లు ఆనవాయితిగా వస్తుంది, జాతర ఇంకా 65 రోజులె మిగిలింది ఈసారి భక్తులు ముందస్తుగా మొక్కులు సమర్పిస్తున్నారు,



## పేసా గ్రామసభలు విజయవంతం చేయాలి

- **పేసా మండల అధ్యక్షులు అల్లెం నవీన్ కుమార్....**

**తాడ్వాయి (నవంబర్ 13 డిడి 9 వార్త) :-**

మండల కేంద్రంలోని నీ నూతనంగా ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన రంగుబొట్ల తేజ , ఎంపీఓ మహేందర్ గారినీ మర్యాద పూర్వకంగా కలసి వారిని శాలువాతోసత్కరించి సన్మానించి , అదేవిదంగా ఈ నెల 15 న భగవాన్ బీర్సముండా జయంతి సందర్భంగా పేసా గ్రామసభలు విజయవంతం చేయాలని కోరినా పేసా మొబైలైజర్స్. ఈ కార్యక్రమంలో పేసా మొబైలైజర్స్ ఆలం శ్రీను , గింది రమేష్ , గౌరబోయిన స్వామీ , వట్టం కన్నయ్య , అల్లం రాజేష్ , ప్రశాంత్ పాల్గొన్నారు.



## భద్రాచలం గిరిజన మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలు ఐటీడీఏ పీవో బి.రాహుల్

- **సాంస్కృతిక వారసత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**భద్రాచలం, నవంబర్ 13 డిడి9 వార్త**

భద్రాచలం ఐటీడీఏ ఆవరణలో ఉన్న గిరిజన మ్యూజియంను సంబంధిత ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు తప్పనిసరిగా విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేక ప్యాకేజీగా ఎక్స్కర్షన్ తరహాలో మ్యూజియమును సందర్శించేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కొన్ని సూచనలు ఇస్తూ గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం అన్ని రకాల పాత కాలపు కళాఖండాలు మ్యూజియంలో పొందుపరచడం జరిగిందని, అందుకు పాఠశాలల నిర్వహకులు వాయి తప్పనిసరిగా విద్యార్థిని విద్యార్థులకు మ్యూజియం సందర్శించేలా వెసులుబాటు చేసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో వారు అనుకున్న గోల్ సాధించడానికి మా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామని, సంబంధిత శాఖల అధికారులు వీరు ఈ స్థాయికి రావడానికి వారు పడ్డ బాధల గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంతో చాలా వరకు సత్ఫలితాలు వచ్చాయని, ఇప్పటికీ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఇటువంటి కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. మా పాఠశాలల్లో సత్ఫలితాలు రావడంతో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అలాగే రాష్ట్రంలోని 750 పి.ఎం.శ్రీ పాఠశాలల్లో కూడా అమలు పరిచారని అన్నారు. అందుకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నిర్వహకులు తప్పనిసరిగా పిల్లల అభిరుచిని బట్టి వారు ఎంచుకునే గోల్ గురించి ఎటువంటి కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు అమలు చేయాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

# ఫిషరీస్ అధికారులు తీరు మార్చుకోరా !

- చనిపోయిన చేప పిల్లలు సరఫరా చేస్తే ఎలా?
- మత్స్యకారుల గోడు పట్టించుకోరా?
- ప్రభుత్వ లక్ష్యాన్ని నిర్వీర్యం చేయడమే మీ లక్ష్యమా !
- చెరువు నీటిలో పోయగానే చనిపోయిన చేప పిల్లలు
- ప్రత్యక్షంగా చూసిన పట్టించుకోరా
- మత్స్యకారులంటే మీకు ఎందుకంత నిర్లక్ష్యం
- అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యకు డిమాండ్





**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో అధికారులు ఫిషరీస్ పిల్లలు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన మత్స్యకారులు తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు. అసలే ఈ సీజన్లో ఆలస్యంగా చేప పిల్లలు రావడంతో నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్న మత్స్యకారులకు అధికారుల తీరు మరింత తలనొప్పిగా మారింది. మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం.., రాష్ట్ర ప్రభుత్వం నుండి పిల్లలు సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకొని మత్స్యకారులకు కుంటలు చెరువుల్లో చేప పిల్లలు పోయాల్సి ఉంటుంది. అయితే గత మంగళవారం రోజు ములుగు మండలానికి వచ్చిన చేప పిల్లలు అతి చిన్న సైజులో ఉండడంతో మత్స్యకారుడు గొడవకు దిగి వాటిని వాపస్ పంపించారు. మళ్లీ తిరిగి బుధవారం రోజు ఫిషరీస్ అధికారులు చనిపోయిన చేప పిల్లలను తీసుకువచ్చి మత్స్యకారుల చెరువులు కుంటల్లో పోసేందుకు సన్నద్ధమవుతున్న క్రమంలో మత్స్యకారులు నిరాకరించారు. సదరు ఫిషరీస్ అధికారులు వారితో వాగ్వివాదానికి దిగి కచ్చితంగా మీరు చేప పిల్లలు తీసుకోవాల్సిందేనని బలవంతంగా వారికి ఇవ్వడంతో, చేప పిల్లలు తీసుకువచ్చిన సంచుల్లో ఆక్సిజన్ లేని కారణంగా అవి చనిపోయినట్లు మత్స్యకారులు తెలిపారు. చేప పిల్లలు చెరువులో సంచులతో విడుదల చేశాక అవి చనిపోవడంతో మత్స్యకారులు నివ్వర పోయారు. అధికారులతో చెబుతున్నప్పటికీ వారి వినకుండా క్వాలిటీ లేని చేప పిల్లలను ఇవ్వడంతో తాము నష్టపోతున్న మని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మంచి చేప పిల్లలు అందజేయాలని కోరుతున్నారు. అలాగే మత్స్యశాఖ అధికారులపై, చేప పిల్లలు సరఫరా చేసే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

- మా తప్పేమీ లేదు
- జిల్లా మత్స్య శాఖ అధికారి
- సల్మాన్ రాజు

● చేప పిల్లలు నాణ్యమైనవేనని ఈ విషయంలో మా తప్పేమీ లేదని జిల్లా మత్స్యశాఖ అధికారి సల్మాన్ రాజు స్పష్టం చేశారు. డి డి 9 వార్త అతడిని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ కొంతమంది కావాలని పని కట్టుకొని తమ శాఖను బదనాం చేస్తున్నారని ఆయన తెలిపారు. చేప పిల్లలు ఉదయము 9 గంటలకు రాగా వాటిని ప్యాక్ చేసి మత్స్యకారులకు అందజేశామని ఆయన అన్నారు. చేప పిల్లలను తీసుకున్న తర్వాత జాప్యం చేయకుండా వెంటనే చెరువులో వేస్తే అవి ప్రాణంతో ఉంటాయని లేనట్లయితే ఆక్సిజను అందక చనిపోతాయని తెలిపారు.

# ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం

- మంత్రి పొంగులేటి
- మంగాపురం తండా అభివృద్ధికి ₹7.65 కోట్లు
- బుద్దారం గ్రామాభివృద్ధికి ₹12.24 కోట్లు
- సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పాలేరు నవంబర్ 13 డిడి 9 వార్త**

నేలకొండపల్లి: రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మంగాపురం తండాలో ₹30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో ₹57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగాపురం-నాచేపల్లి మధ్య ₹4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం-మంగాపురం తండా మధ్య ₹2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ₹7 లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ₹7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. బుద్దారం గ్రామంలో ₹26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి-గంద్రాయి బీటీ రోడ్డు పై ₹7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ₹12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు



క్వింటాల్‌కు ₹500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ₹9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు ₹20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం: పల్సర్ బైక్‌ను ఢీకొట్టిన లారీ

- యువకుడికి తీవ్ర గాయాలు!
- మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు

**దుమ్ముగూడెం నవంబర్ 13 డిడి9 వార్త**

భద్రాచలం వెళ్తున్న ఓ యువకుడు లారీ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన దుమ్ముగూడెం మండలం, కే రేగుపల్లి గ్రామం వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, దుమ్ముగూడెం మండలం మొలకపాడు గ్రామానికి చెందిన సోందే నవీన్ తన పల్సర్ మోటార్ సైకిల్‌పై భద్రాచలం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో, కే రేగుపల్లి గ్రామం సమీపంలో ఎదురుగా వస్తున్న ఒక లారీ ఆయన ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.

ప్రమాద తీవ్రత కారణంగా యువకుడు నవీన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ముఖ్యంగా, అతడి కాలు ఫ్రాక్చర్ అయినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

సమయానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది, క్షతగాత్రుడైన నవీన్‌ను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హుటాహుటిన భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అతనికి చికిత్స అందుతోంది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గిరిజనుల అభివృద్ధికై ఎమ్మెల్యే హామీ

**చర్ల, నవంబర్ 13 (డిడి 9 వార్త)**

చర్ల మండలం లో గురువారం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యటించారు. ఈ కార్యక్రమం లో భాగంగా చర్ల మండలంలోని తిమ్మిరిగూడెం గ్రామాన్ని సందర్శించారు. గత కొన్ని రోజుల క్రితం పోడు భూముల విషయమై గిరిజనులకు, అటవీ శాఖ అధికారులకు మధ్య జరిగిన వివాదాల పరిష్కారానికై అటు అటవీ శాఖ అధికారులతోను ఇటు తిమ్మిరిగూడెం గ్రామస్తులతో మాట్లాడారు. పోడు భూముల విషయంలో ఉన్నతాధికారులతో మాట్లాడి పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు అటవీ శాఖ అధికారులు ఆ భూముల్లో ఎలాంటి తవ్వకాలు జరపకూడదని వెంటనే పోడు భూముల్లో ఉన్న జెసిబీలను తిరిగి వెనక్కి పంపించారు.

అనంతరం చర్ల మండలంలోని బిఎస్ రామయ్య నగర్ లో పర్యటించారు. అటవీ శాఖ కు సంబంధించిన భూముల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి ఎటువంటి అనుమతులు లేవని, అవి అటవీ శాఖ భూములని గ్రామస్తులను అడ్డుకున్న అటవీశాఖ అధికారులతో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవడానికి అర్హులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మిరిగూడెం గ్రామస్తులు, బిఎస్ రామయ్య నగర్ గ్రామస్తులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు, చర్ల మండల నాయకులు పాల్గొన్నారు.



# కను సైగల్లోనే ఒప్పందాలు...

**స్కీమ్ లా పేరుతో దళారుల చేతులలో డీలర్లు చిక్కుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు కొత్త పేర్లతో మోసాలు సేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . మధ్యవర్తుల ఒత్తిడికి లోనై కొంతమంది డీలర్లు తప్పడు పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్కీమ్ లా పేరుతో కూడా దళారులు తమ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుని, రైతులను మోసగాళ్ల బారిన పడకుండా కాపాడాలని డిమాండ్ చేశారు..**

- **నకిలి విత్తనాల మత్తులో నష్టపోతున్న రైతులు**
- **దళారుల మాయలో డీలర్లు**
- **ఆఫర్ల, మత్తులో రైతులు**
- **లబోదిబో అంటున్న రైతన్నలు..**

**మణుగూరు/నవంబర్**
**డి డి 9 వార్త ( ప్రతినిధి )**

కరకగూడెం మండలంలో కల్తీ విత్తనాల వ్యాపారం రోజురోజుకూ జోరుగా పెరుగుతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లే ఇప్పుడు చే ట్లుగా మారి రైతుల శ్రమ, ఆశలను మోసం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విత్తనాల సరఫరా పేరుతో కను సైగల్లోనే ఒప్పందాలు కుదుర్చుకొని డీలర్ల అండతో దళారులు కల్తీ విత్తనాలను మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు . నిజమైన కంపెనీల పేర్లతో నకిలీ ప్యాకెట్లను తయారు చేసి రైతులను మోసం చేసే వ్యవహారాలు పెరిగిపోతున్నాయి వారి యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. యాసంగి సీజన్ ప్రారంభమైన ఈ సమయంలో నూతన విత్తనాల పేర్లతో దళారులు గ్రామాల్లో



తిరుగుతూ రైతులను ఆకర్షిస్తున్నారు. తక్కువ ధరలో, ఎక్కువ దిగుబడి ఇస్తాయని చెప్పి రైతులను వలలోకి దింపుతున్నారు. అయితే, ఈ విత్తనాలు మొలకెత్తకపోవడంతో, నాసిరకంగా ఉండటం, రైతులు తీవ్రంగా నష్టపోతున్నామ్మిమాని ఆరోపిస్తున్నారు. గత సీజన్లో కూడా పలు చోట్ల రైతులు నకిలీ విత్తనాల వల్ల భారీ నష్టాలు చవిచూసిన సంగతి తెలిసిందే.

**డీలర్లుకు విత్తనాలు అమ్మి నందనకు అపర్లు కల్పిస్తున్న దళారులు..**

డీలర్లకు, దళారులు రకరకాల ఆఫర్లు చూపించి ఇద్దరూ ఒకే తాటిపైకి వస్తున్నారని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లోకి తెచ్చే దళారులు ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో డీలర్లను తమ జాలంలోకి లాగుతున్నారని రైతులు ఆవేదన చెబుతున్నారు. తక్కువ ధరలు, ఎక్కువ లాభాలు, ఉచిత గిఫ్ట్లు, బోనస్లు వంటి వలలతో ఈ వ్యాపారం సాగుతుండడంతో అసలు నాణ్యమైన దిగుబడులు రైతుల చేతికి అందడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రైతులు చెబుతున్నదేమిటంటే —— డీలర్లు కూడా లాభాల ఆశతో దళారుల మాయ మాటలకు లోబడుతున్నారు. ఫలితంగా నకిలీ లేదా నాసిరకం విత్తనాలు రైతుల పొలాల్లోకి చేరి పంటలు నాశనం అవుతున్నాయి. రైతులు నష్ట



పోతుండగా, డీలర్లుదళారులు మాత్రం డబ్బు సంపాదనలో మునిగిపోయారని మండిపడుతున్నారు.

**వ్యవసాయ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని రైతన్నలు ఆవేదన...**

ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు కల్తీ విత్తనాల వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని, అర్హత లేని డీలర్ల లైసెన్సులు రద్దు చేసి రైతులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. రైతుల కష్టార్జిత డబ్బును దోచుకునే దళారులు, కల్తీ విత్తనాల వ్యాపారులు తక్షణమే శిక్షించబడాలని రైతన్నలు సుశించారు.

# రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవు

- **భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి బ్యూరో**
**నవంబర్ 13( డిడి 9 వార్త)**

దొడ్డిదారిన రైతులను ముంచాలనే ఆలోచన మానుకోవాలని, రైతులను మోసగించి ముంచే పరిస్థితి చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఓ, రవాణా తదితర శాఖలతో వానాకాలం (ఖరీఫ్) 202526 ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం విక్రయించిన తరువాత రైతుకు ఎలాంటి సంబంధం లేదని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలదే బాధ్యతని తెలిపారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సు లు రద్దు చేస్తామని తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు లారీలు తనిఖీ చేయాలని ఆదేశించారు. లారీలు



సకాలంలో రాక రైతులు ట్రాక్టర్లు ద్వారా రవాణా చేస్తున్నారని, ట్రాన్స్ పోర్టర్లు రైతులకు డబ్బులు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు రైతులు పక్షాన ఉండాలని వ్యాపార దృష్టితో కాకుండా రైతుల పక్షాన ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు వల్ల వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపు చేసేందుకు ట్యాబ్ ఎంట్రీలు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం ట్రాన్స్పోర్ట్ సమస్య వచ్చిందని ఈ సంవత్సరం అలాంటి సమస్య రాకుండా 5 మంది కాంట్రాక్టర్లతో పోలీస్, రవాణాశాఖ అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు. రవాణాకు ఇబ్బంది పెడితే లైసెన్సు రద్దు చేయాలని ఆదేశించారు. టెండర్ సమయంలో ఎక్కువ వాహనాలు పెడుతున్నారని రవాణాకు వచ్చేసరికి తక్కువ వాహనాలు ఇస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వరి కోత యంత్రాలు 18 నుండి 26 ఆర్పిఎం తో వరి కోయడం వల్ల తాలు తక్కువ వచ్చే అవకాశం ఉందని వరికోత వాహనదారులకు మండల స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు రవాణాలో ఎన్ని క్వింటాలు ధాన్యం పంపిస్తున్నాం అన్నది వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డిఎస్పీ సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఏపీఎంలు, డిపిఎంలు, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థినులకు వసతుల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం (ఎస్ఎఫ్ఐ)

- **ఎంతోమంది విద్యార్థినిలు డ్రాపౌవుట్లుగా మిగులుతున్నారు**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుమ**

**ఏటూరునాగరం,నవంబర్ 13**
**(డి డి 9 వార్త )**

తెలంగాణలో ఆడపిల్లలు చదువుకోవాలంటే ఎన్నో ఇక్కట్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. విద్యాలయాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఎంతోమంది ఈ పరిస్థితులను ఎదుర్కోలేక డ్రాప్ అవుట్లుగా మిగులుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అందక ఉన్నత చదువుల నుండి దూరం అవుతున్నారు. ఈ క్రమంలో విద్యార్థినిల వసతులపై వారి హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చట్టాలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఎ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుమ అన్నారు.

ఏటూరునాగారం మండల కేంద్రంలో మాట్లాడుతూ మహిళా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగాయని వాపోయారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ లో వెంకటాపూర్ మండలం నుండి ఇద్దరికీ అవకాశం

- **జిల్లా ఉపాధ్యక్షులు గా పులి రమేష్ గౌడ్( వెంకటాపూర్ )**
- **సహాయ కార్యదర్శి**
- **మామిండ్ల సంపత్ గౌడ్ (లక్ష్మి దేవిపేట)**

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో :** వెంకటాపూర్ కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్ జిల్లా సహాయకార్యదర్శ మామిండ్ల సంపత్ గౌడ్ అన్నారు. ఈమెరకు ఈనెల 8 న జరిగిన కేజీకేస్ జిల్లా మహా సభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. మా మీద నమ్మకంతో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, లకు జిల్లా లోని కల్లు గీత కార్మికులకు అభినందనలు తెలిపారు.



## బీసీ ధర్మపోరాట దీక్షకు తెలంగాణ జాగృతి మద్దతు

**వరంగల్,నవంబర్ 13,(డిడి9 వార్త)** ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ ధర్మపోరాట దీక్షకు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ప్రకటించిస్తు గురువారం దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఘాటుగా ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. అక్కరకు రాని జీవోలను ఇస్తూ బీసీ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుంటి సాకులు చెబుతూ బీసీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వడంలో విఫలమైందని మండిపడ్డారు. బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే 42% రిజర్వేషన్లు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షులు పాకనాటి మంజుల రావు, జాగృతి సీనియర్ నాయకులు ఆకుల విజయ, వాణి, గున్ రెడ్డి రోహిత్, మౌనిక, రమేష్, కనపర్తి భరత్, వరంగల్ జాగృతి సీనియర్ నాయకులు సొల్తీ కిషోర్, రవి కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పోగుల సుతేజ్, బన్ని, సన్నీ పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

- **నిత్యన్నదాన పథకంకు రూ. లక్ష విరాళం**

**భద్రాచలం, నవంబర్ 13 డిడి9 వార్త** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న దంపతులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. అలాగే దేవస్థానం నిత్యన్నదాన పథకంకు ఖమ్మంకు చెందిన కలకోట జగన్మోహన్రావు, పుష్ప దంపతులు రూ.1,01,116 విరాళంగా అందించారు.



## 14న జప్తు చేయబడిన వాహనాలు వేలం

- **50 శాతం డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలి**
- **ములుగు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :** ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసుల్లో జప్తు చేయబడిన వాహనాలను దివి 14నవంబర్ 2025న ఉదయం 11 గంటలకు ఉన్నట్లుగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో వేలం వేయబడును. ఆసక్తి గలవారు వాహనం ధరలో 50% ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరు. వేలంలో వాహనం పొందినవారు అదే రోజు పూర్తి సొమ్మును చెల్లించి వాహనమును తీసుకొని వెళ్ళవలెను లేనియెడల ధరావత్ సొమ్మును జప్తు చేయబడును. వాహనం పొందిన వారు తగిన జీఎస్టీ చెల్లించవలెను. తుక్కు రూపంలో గల వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లవలెను.



## బెల్ట్ షాపులు, పర్మిట్ రూములపై చర్యలు తీసుకోండి

- **ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ యువజన నాయకులు**

**పెద్దపల్లి,నవంబర్ 13(డీడీ9 వార్త):** గోదావరిఖని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులు, పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువజన నాయకులు ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్త వైన్‌షాపులు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిబంధనల ఉల్లంఘనలను అరికట్టి, పర్మిట్ రూములను రద్దు చేయాలని బూరుగు వంశీకృష్ణ తెలిపారు. బెల్ట్ షాపులు మూసేస్తే యువతలో మద్యం వ్యసనం గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# గోదావరి తల్లికి ఘనంగా మహా హారతి

- **ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుక**

**పెద్దపల్లి, నవంబర్ 13 (డిడి9 వార్త):** గోదావరిఖని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో గోదావరి నదీమాతకు మహా హారతి ఘనంగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమం భక్తుల సందోహంతో కళకళలాడింది. ముందుగా పరమశివుని అభిషేకం, నది పూజల అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు దీపారాధన చేశారు. కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆ భక్తి వాతావరణానికి మరింత చైతన్యాన్ని తీసుకువచ్చాయి.

**క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ...**

గోదావరి తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ఆర్థిక ప్రగతికి ప్రతీక అని, నదీమాత తీరాలు ఋషులు, మహర్షులు తపస్సు చేసిన పుణ్యక్షేత్రాలని పేర్కొన్నారు. 2012లో ప్రారంభించిన గోదావరి మహా హారతిని ఇప్పటివరకు నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నదీ జలాలను కలుషితం కాకుండా కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. డాక్టర్ లక్ష్మీవాణి మాట్లాడుతూ... హిందూ ఐక్యత దేశ రక్షణకు అత్యవసరమని, ఈ విధమైన ధార్మిక వేదికలు సంఘటిత శక్తిని ప్రతిబింబిస్తాయని చెప్పారు. ప్రధాన అర్చకులు వోజ్జల వెంకటేశ్వరశర్మ మాట్లాడుతూ...



సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో గోదావరి హారతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వేదమంత్రాల నడుమ కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి, ధూపహారతులు నిర్వహించగా, భక్తులు కరతాళధ్వనులతో గోదావరి తల్లిని ఆలరించారు. కూచిపూడి కళాకారిణి ఉజ్వల శిష్యబృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీవాణి, డాక్టర్ రమ్య చిరంజీవి, సీఏ సత్యనారాయణ గౌడ్, మోతిపాటి ఆనంద్, తాటిపల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గందెశ్రీ భవాని వీరేశం, గుండా మంజుల, అంశాల వీరేశం పాల్గొన్నారు.









# పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- **ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ**
- **200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**
- **మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి, నవంబర్ 13 (డిడి9 వార్త):** పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్



సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... అడవి సోమనపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 40 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంతిని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ ముప్పు పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం..

## — ఎస్ఐ పీవీఎన్ రావు..

**కరకగూడెం, నవంబర్ 13 డి డి 9 వార్త :** కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో డ్రగ్స్ ముప్పు పై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కరకగూడెం ఎస్ఐ పీవీఎన్ రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పీవీఎన్ రావు మాట్లాడుతూ, యువతలో వేగంగా వ్యాపిస్తున్న డ్రగ్స్ వ్యసనం సమాజానికి ముప్పుగా మారుతోందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వాడకం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబాలను కూడా నాశనం చేస్తుందని తెలిపారు. ఇలాంటి మత్తు పదార్థాలను దూరం పెట్టి, విద్య, క్రీడలు, సాంఘిక సేవలపై దృష్టి సారించాలని యువతకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి, డ్రగ్ రహిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తారని ఎస్ఐ పీవీఎన్ రావు తెలిపారు

# బోధనెల్లి లో రాపిడ్ ఫీవర్ సర్వే

**చర్ల, నవంబర్ 13 ( డిడి 9 వార్త)** చర్ల మండలం లోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) పరిధిలో ఉన్న బోధనెల్లి లో డాక్టర్ నగేష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ... జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చెయ్యకుండా పీహెచ్ సి కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని, ఆస్పత్రిలో అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని చెప్పారు. అలాగే పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారి ఇళ్లల్లో, చుట్టుప్రక్కల నీరు నిల్వలేకుండా చూసుకోవలని సీజన్స్ తో సంబంధం లేకుండా దోమ తెరలను వినియోగించాలని, ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని మాత్రమే తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఇద్దరు జ్వరం తో ఆస్పత్రికి రాగా వారికి మలేరియాకు సంబంధించిన రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్ (ఆర్డిటీ) పరీక్షలు నిర్వహించి వారికి మలేరియా లక్షణాలు లేవని వారికి మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇచ్చారు. మరో 36 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు. పాఠశాలలోని పిల్లలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, బాబురావు హెచ్ ఈఓ, సంధ్య ఎమ్ఎల్ హెచ్ పి, కవిత ఏఎన్ఎమ్, వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్, అనిత ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన స్టాల్

- **గిరిజన ఉత్పత్తులకు విశేష ఆదరణ లభిస్తోంది.**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం, నవంబర్ 13 డిడి9 వార్త** గిరిజన మహిళలు తయారు చేస్తున్న అటవీ ఉత్పత్తులకు జాతీయస్థాయి లో విశేష ఆదరణ లభిస్తోందని జిల్లా కలెక్టర్ జితేష్వా పాటిల్ అన్నారు. గురువారం హైదరాబాదులోని శిల్పారామం లో ఆదివాసి గిరిజన మహిళలు మరియు డి ఆర్ డి ఏ ఎస్ హెచ్ జి మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు ఆయన ఫోన్ ద్వారా తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు డి ఆర్ డి ఎ ద్వారా ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్స్ సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయన్నారు. గిరిజన ఉత్పత్తులు మరియు ఎస్ ఎస్ జి మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల నాయి ఉత్పత్తులు ఖండంతరాలకు విస్తరింప చేయడానికి జిల్లా మహిళా సమైక్య మహిళలే కాక ఐటీడీఏ నుండి గిరిజన మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను మాదాపూర్ లోని శిల్పారామంలో జరిగే భారత సమ్మిట్ కార్యక్రమంలో ఇల్లందు, చెర్ల, ములకలపల్లి మండలం మహిళలు పిండివంటల ప్రదర్శన, అలాగే వెదురు మరియు సిమెంట్తో తయారుచేసిన సాంప్రదాయ కథలు, కోయ కల్చర్ కు సంబంధించిన ఆర్ట్స్ మరియు ఫుడ్ క్రాఫ్ట్, ఇప్పపువ్వు లడ్డులు, ఇప్పపువ్వు బర్ఫీ, ఇప్పపువ్వు టీ పొడి, పొంగర్ పచ్చళ్ళు, కరక్కాయ పొడి ఎమ్మెస్ ఎం ఎ యూనిట్ ద్వారా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుందని, సినీ ప్రముఖులు మరియు సందర్శకులు కూడా కొనుగోలు చేసి గిరిజన / మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నందుకు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి




గ్రూప్ మహిళలు ములకలపల్లి మండలం పూసుగూడ తేజావత్ మంజుల, చర్ల మండలం సత్యవతి, చర్ల మండలం సున్నం గుంపు ఆర కొత్తగూడెం రమాదేవి యి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తా
- మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తా
- శ్రీ సుందర మౌలేశ్వర స్వామి పురాతన దేవాలయ పున నిర్మాణ శంకుస్థాపన చేసిన భట్టి





**మధిర/ముదిగొండ, నవంబర్13,(డిడి9 వార్త):**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో కాకతీయుల నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం, ప్రజలకే జవాబుదారీగా ఉంటాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలంలో కాకతీయ నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు తాము లేకపోతే కరెక్టే ఉండదు,రాష్ట్రం అంధకారమవుతుందని అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను నెలకొల్పాం,ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసింది రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం అన్నారు. ఎన్నికలకు ముందు తాను చేపట్టిన పీపుల్స్ పాదయాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని కలిసి మాట్లాడినట్టు తెలిపారు. ఇల్లు లేని పేదలు 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పాలనలో ఎదురుచూసి కళ్ళు కాయలు కాసి అలసిపోయామని ప్రజలు తన చేయి పట్టుకొని తెలిపిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఆనాడే పాదయాత్ర సందర్భంగా తన చేయి పట్టుకొని ముదిగొండ మండలంలో ఆవేదన వ్యక్తం చేసిన ప్రియాంక అనే ఆడబిడ్డకు తాను హామీ ఇచ్చాను, నీ ఒక్కదానికే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్ళందరికీ ఇల్లు నిర్మిస్తున్నాం, ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంకకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు తాను వచ్చే క్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని కలిసి వారితో ఆనందాన్ని పంచుకున్న విషయాన్ని వివరించారు. ఈ ప్రభుత్వం ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతుంది, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం అన్నారు.మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా అధికారంలోకి రాగానే బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచేందుకు కమిటీ వేసి 20% డైట్, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చదువుకునే ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నాం అన్నారు. 2500 కోట్ల పెట్టుబడితో 25 ఎకరాల్లో ప్రతి పాఠశాల నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి అన్నారు. మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇందిరా మహిళా క్రాంతి పథకాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పూర్తిగా ఎత్తివేశారు కానీ మహిళల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఒక కుటుంబాన్ని నిటారుగా నిలబెట్టే శక్తి మహిళకే ఉంది వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డైరీ దేశానికి తలమానికంగా ఉండబోతోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మహిళకు రెండు గేదలు పంపిణీ చేసి దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గేదెల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దేశం అంతా మధిర నియోజకవర్గానికి రావాలి ఇక్కడ మహిళలు నిర్వహించే డెయిరీ నీ సందర్శించాలి అన్నారు. రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, లక్షలాది సంఖ్యలో ప్రైవేటు ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహిస్తోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఆత్మగౌరవం, ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని అందరం ఆశించాం, ఉద్యమించాం అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను మన్నించి పార్లమెంట్లో బలం లేకపోయినా యూపీఐ చైర్మన్ సోనియా గాంధీ ఇతర పార్టీలతో మాట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించారు అని డిప్యూటీ సీఎం వివరించారు. టిఆర్ఎస్ పాలకులు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ వన్, టు పరీక్షను నిర్వహించలేకపోయారు అని ఎద్దేవా చేశారు. పంటలు పండించి రైతులు, కూలి చేసి భూమి లేని వారు, వెల్డింగ్ పనులు చేసుకున్న వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం చెమటోడ్చి హైదరాబాదులో కోచింగ్ సెంటర్లకు పంపితే ఆ పది సంవత్సరాలు కాలంలో గ్రూప్ 1, గ్రూప్ 2 నిర్వహించలేకపోయారు అన్నారు. ఫలితంగా పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత వయసు కూడా అయిపోయి పోగు చేసి పిల్లల కోసం పంపించిన తల్లిదండ్రులు ఆవేదనతో మిగిలిపోయారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు ఎదురైనా నియామక పత్రాలు సైతం అందించాము అన్నారు. గ్రూప్ 2 నియామకాలు జరిపి పత్రాలు సైతం అందించాము అని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయలేకపోయారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. గుడి,బడి,మార్కెట్ కు మహిళలు ఎక్కడికి వెళ్లినా రూపాయ ప్రయాణం ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,ఈ సన్న బియ్యం బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయలు పలుకుతుంది అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఈ ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు.ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను అన్నారు.మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని ఆటో డ్రైవర్ కు గాయాలు



**బోనకల్,నవంబర్13,(డిడి9 వార్త):**

మండల పరిధిలో చోప్పకట్లపాలెం గ్రామంలో చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని ప్రవేట్ పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లేందుకు గురువారం ఉదయం చోప్పకట్లపాలెం గ్రామానికి వచ్చింది, గ్రామంలో గృహ వస్తువులు అమ్ముకునే ఆటో రోడ్డు పక్కన ఆపి ఉండగా ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు వెళ్లి ఢీకొనగా ఆటోలోని డ్రైవర్ నల్లపు నరసింహారావుకు (38) గాయాలయ్యాయి,స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కోట భాను సహాన్ నంద్రు రత్నాకర్,నరసింహారావుకు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ కమ్యూనిటీ హాస్పిటల్ జగ్గయ్యపేటకు తరలించడం జరిగింది. బాధితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## భద్రాచలం రాజమండ్రి బస్సు సర్వీసు ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి బస్ సర్వీస్ ను ప్రారంభించిన యంవిఐ వెంకటాపుల్లయ్య

**భద్రాచలం, నవంబర్ 13 డిడి9 వార్త**

చర్ల నుంచి రాజమండ్రి సర్వీసును గురువారం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ప్రతి రోజు చర్ల నుంచి సాయంత్రం 4.40కి బయలుదేరి భద్రాచలం, కుక్కునూరు, అశ్వారావుపేట మీదుగా రాత్రి 10.30 గంటలకు రాజమండ్రి చేరుకుంటుందని డిపో మేనేజరు జంగయ్య తెలిపారు. ఈ సర్వీసును చర్ల మండల వాసులు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే కార్తీక మాసం చివరి రోజైన 16 ఆదివారం రాత్రి 8 గంటలకు పంచరామ క్షేత్రాలకు బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు.



# రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

- **రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకుడు జన్ను రవి మాదిగ**



**గోవిందరావుపేట, నవంబర్ 13 డి డి 9 వార్త**

నవంబర్ 26న జరగబోయే భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు, సామాజిక, అభ్యుదయ సంఘాల సమన్వయంతో మండల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకుడు జన్ను రవి మాదిగ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఈ దేశంలోని పేదలు, బహుజనులు, అణగారినవారి కోసం రూపొందించబడిందని, కానీ రాజ్యాంగ ఫలితాలు ఇంకా అందరికీ చేరలేదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడంలో బూర్జువా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, అంతేకాకుండా మనువాద భావజాలం, మనుధర్మ శాస్త్రాన్ని తిరిగి తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని సెక్యులరిజం, సామ్యవాదం వంటి పదాలను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక ఆర్టికల్స్ సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దళిత, బహుజన, గిరిజన సమాజాలు న్యాయం నుండి దూరమవుతున్నాయని పేర్కొన్నారు.తాతలు, ముత్తాతలు అనుభవించిన బానిస వ్యవస్థను తిరిగి తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రస్తుత రాజకీయ పార్టీలు మనుధర్మ శాస్త్రాన్ని పునరుద్ధరించాలనే కుట్రలు చేస్తున్నాయని అన్నారు. మనువాద భావజాలాన్ని ఎదుర్కోవడానికి ప్రతి పౌరుడు, ముఖ్యంగా దళిత, బహుజన, గిరిజన ప్రజానీకం ఏకమై రాజ్యాంగ రక్షణ కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత, బహుజన, గిరిజన ప్రజానీకం అంతా నవంబర్ 26న ములుగు జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభకు హాజరై ఐక్యమత్యాన్ని చాటాలని జన్ను రవి మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సన్నంగుల వెంకటేశ్వర్లు, మండల ఇంచార్జ్ జంపాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వారు: జనగం మోసేరావు, కుశ్రావు, బొల్లం శివ, గోపి దాసు ఏడుకొండలు, డొంక వెంకన్న, వెంకటేష్, అజయ్, పుల్లా పరమనాస్, జెట్టి శోభన్, వెంకటేష్, గోబుదాసు మధు, జోగు శ్రీను, రాజు, సురేష్, తెల్లం కళ్యాణ్, ఓకే శ్రీను పాల్గొన్నారు.



# నామ శరణం తో అయ్యప్పలు

- **-స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో మారుమోగిన మహా పడిపూజ..**

**మణుగూరు/ నవంబర్ 13 డి డి 9 వార్త (ప్రతినిధి)**

మండలంలో భట్టుపల్లి గ్రామంలోని అయ్యప్ప స్వామి వేడుకలు గవిని సతీష్-యమున దంపతుల వారి తల్లి తండ్రి అయిన గవిని లింగయ్య వెంకటమ్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో.అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అయ్యప్ప స్వామి దివ్యదర్శనం అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అయ్యప్ప భక్తులు మాలధారణతో, 'స్వామియే శరణం అయ్యప్ప' నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. గవిని సతీష్-యమున దంపతులు స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని దీపారాధన చేశారు. భక్తులు స్వామి నామస్మరణతో తులసి వనంలా ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గవిని సతీష్-యమున దంపతులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంతో గురుస్వాములు,అయ్యప్పలు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలు స్వశక్తితో ఎదగాలి: ఐటీడీఏ పీవో బి.రాహుల్

- **ఐటీసీ 'బంగారు భవిష్యత్తు' ద్వారా నిరుపేద మహిళలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణీ**

**భద్రాచలం, నవంబర్ 13 డిడి9 వార్త**

ఒంటరి మహిళలు, వితంతు మహిళలు స్వశక్తితో ఎదిగి, ఆర్థికంగా నిలదొక్కుకుని తమ కుటుంబాలకు అండగా నిలవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఒంటరి మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ఐటీసీ బంగారు భవిష్యత్తు ఎన్జీవో సంస్థ అందిస్తున్న తోడ్పాటు చాలా సంతోషకరమని ఆయన వెల్లడించారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీసీ 'బంగారు భవిష్యత్తు' అతి నిరుపేద మహిళల సహాయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఐటీసీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద మహిళలను గుర్తించి, వివిధ రంగాలలో శిక్షణ ఇప్పించి, ఆర్థికంగా మెరుగుపరిచేందుకు తోడ్పడుతున్న సేవలు మరువలేనివని కొనియాడారు.

**జీవనోపాధికి చేయూత**

ఈ కార్యక్రమంలో భాగంగా, ఐటీసీ బంగారు భవిష్యత్తు, బంధన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అతి నిరుపేదలైన మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు, కిరాణా వస్తువులు, బట్టల తోపుడు బండ్లు అందజేశారు. ఈ అమ్మకాలు జరుపుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించడం వలన వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని పీవో రాహుల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, నిరుద్యోగులైన మహిళలకు 'ప్రథమ్' స్వచ్ఛంద సంస్థ ద్వారా బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్ వంటి వృత్తి నైపుణ్యాలలో శిక్షణ అందించి, వారికి కావలసిన మెటీరియల్‌ను కూడా అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. శిక్షణ పొందిన మహిళలు వారి గ్రామాలలో, జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలలో షాపులు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చని సూచించారు.

**సర్టిఫికెట్ల పంపిణీ**

అనంతరం, మహిళలకు బట్టల తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, కిరాణా వస్తువులను పంపిణీ చేశారు. బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినిలకు పీవో బి. రాహుల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఐటీసీ పీఎస్పీడీ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, బంధన్, ప్రథమ్, బైఫ్ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# తాలిపేరు ఎడమ కాలువలు వెంటనే మరమ్మతు చేయించాలి: బొల్లి సత్యనారాయణ

- **నడికుడి రెగ్యులేటర్ పరిధిలోని మూడవ జోన్‌కు ఈసారైనా నీరివ్వాలని ఎమ్మెల్యేకు వినతి**

**దుమ్ముగూడెం, నవంబర్ 13 (డిడి9 వార్త)**



తాలిపేరు ప్రాజెక్టు పరిధిలోని ఎడమ కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అలాగే తమ వాటా ప్రకారం మూడవ జోన్ రైతులకు ఈసారి రెండవ పంటకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నర్సాపురంలోని రైతు వేదికలో, తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ పనుల నిర్వహణ మరియు రెండవ పంటకు నీటి పంపిణీ అంశాలపై భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 3వ జోన్ (నడికుడి రెగ్యులేటర్ - 39.80 కి.మీ. కింద) పరిధిలోని ఆయకట్టు రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. బొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఎల్డీ 4, ఎల్డీ 5 కాలువలకు సరైన మరమ్మతులు చేయించకపోవడం వల్ల తొలకరి (ఖరీఫ్) పంట సమయంలో కూడా ఈ కాలువల ద్వారా రైతులకు సరిగా నీరు అందక నష్టపోయామని ఎమ్మెల్యేకు, ప్రాజెక్టు ఈఈ కు తెలియజేశారు. ముఖ్యంగా కిలోమీటర్ల కొద్దీ ఉన్న కెనాల్ లీకేజీలను రిపేర్ చేయిస్తే, తాలిపేరు ఆయకట్టు చివరి భూములకు కూడా నీరు అందుతుందని వారి దృష్టికి తీసుకొచ్చారు. "గత పది సంవత్సరాలుగా తూరుబాక ప్రాంతానికి నీరు రాక కాలువలు కూడా పూర్తిగా పూడి పోయాయి. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతుల ప్రభుత్వాలే అని చెప్తున్నా, రైతులకు అత్యవసరమైన తాలిపేరు ప్రాజెక్టు పనుల పట్ల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు." బొల్లి సత్యనారాయణ ఈ అంశంపై అధికారులు వెంటనే దృష్టి సారించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావును కోరారు. ఈ కార్యక్రమంలో యాస శ్రీనివాస్ రెడ్డి, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, కాటబోయిన వెంకటేశ్వర్లు, కాటబోయిన సత్యం, గుండె సత్యం, గుర్రం వెంకటేశ్వర్లు, వేల్పు సింగయ్య, వేల్పు పంచమి రావు, కుంజా వెంకటేశ్వర్లు, కురసం అర్జున, తిరుపతి రావు, చలపతి తదితర రైతులు పాల్గొన్నారు.



## ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ బి రాహుల్

- **క్రీడలపై దృష్టి సారించండి: విద్యార్థులకు ఐటీడీఏ పీఓ సూచన**

**దుమ్ముగూడెం, నవంబర్ 13 ( డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మెనూ ప్రకారం సమయానుకూలంగా పౌష్టికాహారాన్ని అందించి, ఈ నెలలో జరగనున్న క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు.గురువారం నాడు దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీఓ బి రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను, వంటగది, స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన వంటలను, కూరగాయలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో సరదాగా వాలీబాల్ ఆడారు. పోషక విలువలు, పరిశుభ్రతకు ప్రాధాన్యత నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నందున, విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలని ఆయన ఆదేశించారు. వంట చేసిన తర్వాత, విద్యార్థులకు వడ్డించే ముందు ఉపాధ్యాయులు మరియు పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా రుచి చూడాలని ఆ తర్వాతే వారికి సరఫరా చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు చెప్పకుండా ఎవరూ ఇష్టం వచ్చినట్టు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. ఖాళీ సమయాల్లో కెరీర్ గైడెన్స్ చార్టులు పరిశీలించి, భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటి నుంచే సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. సంబంధిత పీఈటీలు విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇచ్చి, ఈ నెలలో జరిగే క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని పీఓ రాహుల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, హెచ్‌ఎం సోమశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు





# భద్రాచలంలో వీధి కుక్కల స్వైర విహారం: చర్ల రోడ్డులో హడల్!

- **విద్యార్థులు, బైకర్లకు భద్రత కరువు**
- **పాఠశాల పరిసరాల్లో గుంపులుగా సంచారం; దాడులతో భయాందోళన**
- **కోర్టు ఆదేశాలున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు**
- **ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూపు: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్**



**భద్రాచలం, నవంబర్ 13 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో వీధి కుక్కల బెడద స్థానికులను, ముఖ్యంగా విద్యార్థులను, ప్రయాణికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఎంపీడీవో కార్యాలయం, నన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంటి రద్దీ ప్రదేశాల సమీపంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి.

**విద్యార్థులు, బైకర్లపై దాడులు**

ఈ ప్రాంతంలో రోడ్డుపై నడిచే వారిని, బైక్‌లపై ప్రయాణించేవారిని వెంటాడటం, దాడిచేయడానికి ప్రయత్నించడం వంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో పలువురిపై కుక్కలు దాడి చేసిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. గురువారం ఉదయం పాఠశాల పరిసరాల్లో పిల్లలపై కుక్కల గుంపు ఎగబడటంతో, స్థానికులు హుటాహుటిన వచ్చి వాటిని చెదరగొట్టాల్సి వచ్చింది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ప్రాణభయంతో సంచరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలు సైతం ఆదేశిస్తున్నప్పటికీ, భద్రాచలం పంచాయతీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూపు**

ఈ విషయమై భద్రాచలం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ... "వీధి కుక్కల నియంత్రణపై ఉన్నతాధికారుల నుంచి మార్గదర్శకాలు లేదా ఆదేశాలు అందిన వెంటనే తగిన చర్యలు చేపడతాం. ఈ సమస్య తీవ్రతపై ఉన్నతాధికారులకు తెలియపరుస్తాం" అని పేర్కొన్నారు. అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు అందేవరకు ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఎప్పుడు కుక్కల దాడికి గురవుతారోనని చర్ల రోడ్డు ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# భావితరాలకు మనం అందించే అతి గొప్ప ఆస్తి విద్య

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **కేజీబీవీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ అందించేందుకు కృషి**
- **కొక్కిరేణి గ్రామంలో 7 కోట్ల 21 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు**



**తిరుమలాయపాలెం, నవంబర్ 13 డిడి9 వార్త**

భావితరాలకు మనం అందించే అధిక ఆస్తి విద్య మాత్రమేనని దానికోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు పెడుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి కొక్కిరేణి గ్రామంలో 3 కోట్ల లక్షలతో తిరుమలాయపాలెం నుండి పోచారం రోడ్డు స్లాబు కల్వర్టు నిర్మాణ పనులకు, తిరుమలాయపాలెం గ్రామంలో 61 లక్షలతో చేపట్టిన కెజిబివి భవన మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ తిరుమలాయపాలెం మరమ్మత్తు పనులకు 61 లక్షల రూపాయలు మంజూరు చేసుకున్నామని, డైనింగ్ హాల్, గ్రిల్, దోమల తెర, మొదలగు మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుమలాయపాలెంలో ఐటిఐ ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిని మెయిన్ రోడ్డు వద్ద షిఫ్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అక్కడ భూమి దొరికితే, ఇక్కడ ఖాళీగా ఉండే మూడు ఎకరాలు కేజీబీవీ ప్లే గ్రౌండ్ కోసం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్నారుల బాధలు గమనించి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంచడం జరిగిందని అన్నారు. భావితరాలకు అందించే ఆస్తిగా పరిగణించి విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.

22 నెలల కాలంలో కొక్కిరేణి గ్రామంలో అభివృద్ధి పనులకు 7 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని, రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, కొక్కిరేణి గ్రామంలో మొదట విడత 34 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మిగిలిన అర్హులకు రాబోయే 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని విద్యార్థులు మంత్రివర్యుల ద్వారా, పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా రెండు రకాలుగా లాభ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తరపున ఇవ్వలేని కార్యక్రమాలను కూడా పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నారని అన్నారు.

విద్యార్థులు ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని ఎదిగి గొప్ప స్థాయికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కేజీబీవీలలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల అదనపు కలెక్టర్ సిబ్బందిని అభినందిస్తూ ఇంటర్ విద్యార్థులలో కూడా ఉత్తీర్ణత పెరగాలని, నీట్, జెఈఈ పరీక్షలు మంచి ర్యాంకులు సాధించి దేశంలోనే అత్యుత్తమైన సంస్థలలో సీటు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, కస్తూరిబాయ్ కళాశాల ప్రిన్సిపాల్ రమా కుమారి తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ మాజీ జడ్పిటిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడా మంగీలాల్ నాయక్ స్పెషల్ ఆఫీసర్ రమేష్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ పొట్ల కిరణ్ ఉన్నం రాజశేఖర్ షేక్ సైఫుద్దీన్ ఇస్లావత్ రవి గుగ్గిళ్ళ అంబేద్కర్ సిరి గద్దె ఉపేందర్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | ఉమ్మడి నిజామాబాద్
అదిలాబాద్
శుక్రవారం, నవంబర్ 14, 2025

# జాగృతి జనం బాట ను జయప్రదం చేయండి



- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

**వనపర్తి,నవంబర్ 13,(డిడి9 వార్త)**

నవంబర్ 23,24 వ తేదీన వనపర్తి జిల్లా లో జనం జరగనున్న జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో పాలనా గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికలే ఇంపార్టెంట్ అన్నట్టుగా జూబ్లీహిల్స్ కే పరిమితం అయ్యిందని, ప్రతిపక్షం కూడా అదే తంతు కొనసాగిస్తుంటే జాగృతి సంస్థ ఒక్కటే కవిత అక్క నాయకత్వం లో ప్రతి పక్ష పాత్ర పోషిస్తున్నారని అన్నారు, జాగృతి ప్రజా ప్రతినిధ్యం వహిస్తున్న సంస్థ జాగృతి అని అన్నారు. నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గావినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కవిత అక్క జిల్లాల్లో ఉన్న అనేక సమస్యలను అడ్రెస్స్ చేస్తారని, ప్రాజెక్ట్స్ సందర్శించి ప్రజా సమస్యల సాధన దిశగా కవిత అక్క పర్యటన ఉంటుంది అని అన్నారు ఈ సమావేశం లో జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు వెంకట రమణ మూర్తి, జాగృతి సీనియర్ నాయకులు సురేందర్, పుల్లూరి శ్రీనివాస్ జాగృతి సీనియర్ నాయకులు పూర్ణ చందర్, అశోక్, జన్ను సంతోష్ కుమార్, కేశపాలా స్వామి, అరవింద్, దాసరి విజయ్ ,శాగంటి మనోహర్, పవన్ తదితరులు పాల్గొన్నారు..



# వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి

- వైద్యాధికారి రాజ్ కుమార్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 13(డీడీ9 వార్త) :**



సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సాలూర వైద్యాధికారి రాజ్ కుమార్ తెలిపారు. ప్రతి గురువారం వృద్ధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షల ప్రధాన లక్ష్యం వృద్ధుల్లో తరచుగా కనిపించే దీర్ఘకాలిక సమస్యలైన రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) తో పాటు కంటి చూపు, కీళ్ల నొప్పుల వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స ఆరోగ్య సలహాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులు తమ గ్రామ సమీపంలోనే ఉచితంగా నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందవచ్చని తెలిపారు. వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.

# వినియోగదారులు తమ హక్కుల కోసం ముందుకు రావాలి

**నిజామాబాద్, నవంబర్ 13(డీడీ9 వార్త) :**

వినియోగదారులు తమ హక్కుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ డాఖా దుర్గాప్రసాద్ సూచించారు. కొలతలు, ధరల విషయంలో వ్యాపారస్తుల మోసాలను సహించకూడదని, అన్యాయం జరిగినప్పుడు ధైర్యంగా కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. షేవింగ్ క్రీమ్ ధరలో అదనంగా వసూలు చేసిన ఒక రూపాయి కోసం ఒక వినియోగదారుడు పోరాడి న్యాయం సాధించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ.. ప్రతి వ్యక్తి తమ హక్కులను వి ని యో గిం చు కో వా ల ని అన్నారు. వినియోగదారులను మోసగించే దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం కోసం నిజామాబాద్ ప్రతినిధులతో కలిసి ఉమ్మడి కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు.



# బీసీ ధర్మ పోరాట దీక్షకు అంబేద్కర్ సంఘం మద్దతు

**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త):**



జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కొనసాగుతున్న బీసీ ధర్మ నిరాహార దీక్షకు అంబేద్కర్ సంఘం మద్దతు తెలిపింది.జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తోల గంగారాం మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి, దానిని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అయితే ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తే, పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడీలు చేపట్టే కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సప. శివరాములు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు లేగ్గేల రాజు, కుంబల లక్ష్మణ్ యాదవ్, యూత్ అధ్యక్షుడు నాగరాజు, రాజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, సిపిఎం నాయకులు చంద్రశేఖర్, వెంకట్ గౌడ్, వడ్ల సాయి కృష్ణ తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

- **రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**



**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త) :** జిల్లాలో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు.వరి కొనుగోలు కేంద్రాల్లో కొందరు రైస్ మిల్లర్లు తరుగు పేరుతో రైతుల నుండి ప్రతి క్వింటాల్‌పై 5 నుంచి 8 కిలోల వరకు ధాన్యం తీసుకుంటున్నారని, ఇది స్పష్టమైన దోపిడీ అని ఆయన అన్నారు. సెంటర్ నిర్వాహకులను కూడా రైస్ మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు మిల్లర్లు కేంద్రాలకు సంబంధం లేకుండా తక్కువ ధరలకు రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తూ, గన్ని సంచులు ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆయన విమర్శించారు.తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా వేగవంతం చేయాలని, రైతులకు ఇవ్వాల్సిన బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ కోరారు. బోనస్ డబ్బులు ఆరు నెలలుగా జమ చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.రైస్ మిల్లర్ల దోపిడీపై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి విషయం తీసుకెళ్లి, సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు ముదాం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండలంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం




**బాన్సువాడ, నవంబర్ 13(డిడి9 వార్త) :** బీర్కూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో మేడం అధ్యక్షతన సూపరిండెంట్, ఎంపిఒతో పాటు అన్ని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇంటి పన్ను వసూలు, పారిశుధ్య పనులు వంటి అంశాలపై అధికారుల దృష్టి సారించాలి. ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన లబ్ధిదారులు తక్షణమే ముగ్గులు వేయించి, బేస్మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే, అర్హత లేని లబ్ధిదారుల వివరాలు సమర్పించి, నిజమైన అర్హులైన మరియు ఇండ్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వారి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఇంటి పన్ను వసూలును రోజు వారీగా నిర్వహించి, రశీదులను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, ఈ నెలాఖరు నాటికి 100 శాతం వసూలు పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. అదేవిధంగా, ప్రతి రోజు ఉదయం 9 గంటలలోపు DSR నమోదు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి, పరిశుభ్రతను కాపాడాలని ఎంపీడీవో శ్రీనిధి పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు సూపరిండెంట్ భానుప్రకాష్, ఎంపీవో మహిబూబ్ పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా నర్సింగ్ రావ్ పల్లి రైతులు రైస్ మిల్లర్ల అన్యాయం పై ఆవేదన



కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త) : కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావ్ పల్లిలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటల పై రైస్ మిల్లర్ల ద్వారా నేరుగా దోపిడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం 615 బస్తాల సన్న రకం వరి ధాన్యాన్ని బీర్కూర్ సిద్ధి వినాయక రైస్ మిల్‌కి పంపినప్పటి తర్వాత, మిల్లర్లు రైతుల అనుమతి లేకుండా 70 బస్తాలను కోత విధించారని ఆరోపిస్తున్నారు.రైతులు దీన్ని తమ కష్టానికి అన్యాయం అని భావించి వరి కొనుగోలు కేంద్రంలో నిరసనకు దిగారు. అధికారులు ఇప్పటివరకు ఈ మిల్లర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతుల ఆవేదన పెరిగింది. వారు ప్రభుత్వ అధికారులు వెంటనే గట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మోకాలి శస్త్రచికిత్స

- **విజయవంతం – రూ.1.30 లక్షల ఆర్థిక సహాయం మంజూరు**

**బాన్సువాడ, నవంబర్ 13 (డిడి9 వార్త):** టీచర్స్ కాలనీ 13వ వార్డు వాసి మొహమ్మద్ జాఫర్ కి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఆయన చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 75 వేల రూపాయలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 60 వేల రూపాయలు, మొత్తం రూ. 1 లక్ష 30 వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.ఈ ఆర్థిక సాయం మంజూరులో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి మరియు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గార్ల ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోన్నారు.ఈ మంజూరు పత్రాన్ని యువ నాయకుడు మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ జాఫర్ నివాసానికి వెళ్లి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మొహమ్మద్ జాఫర్,మొహమ్మద్ గౌస్, వెంటనే స్పందించి సహాయం అందించినందుకు పోచారం శ్రీనివాసరెడ్డికి, కాసుల బాలరాజు గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# 35 మంది లబ్ధిదారులకు 2BHK ఇళ్ల నిధుల పంపిణీ



**కామారెడ్డి, నవంబర్ 13(డిడి9 వార్త):** రెండు పడక గదుల ఇళ్ల నిధులను 35 మంది లబ్ధిదారులకు కాంగ్రేస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ పంపిణి కార్యక్రమం పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు కాసుల బాలరాజ్ సూచనల మేరకు నిర్వహించబడింది.

ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, పేద ప్రజల గృహ అవసరాలను తీర్చడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గత రాష్ట్ర ప్రభుత్వం అయములో 2BHK ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్ల బిల్లులను ఈ ప్రభుత్వంలో అందించడం జరిగింది.లబ్ధిదారులు తమకు ఇళ్ల నిధులు అందినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్ల కల తమ జీవితంలో నిజమవుతోందని ఆనందం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ నాయకుల సహకారాన్ని కృతజ్ఞతగా గుర్తు చేసుకున్నారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోండ్ల రాజు,గోండ్ల శ్రీనివాస్,హవగిరిరావు దే శా య్ , ప సు పు ల రమేష్,వీరప్ప,నాచారం రమేష్, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ మేనల్లుడు వివాహానికి ప్రముఖుల హాజరు

**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త):** జిల్లా కేంద్రంలోని వెలమ కన్వెన్షన్ హాల్‌లో అడ్వకేట్ రాజగోపాల్ గౌడ్ కుమార్తె, మంత్రి పొన్నం ప్రభాకర్ మేనల్లుడు వివాహం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.





# డీఎంహెచ్వోగా బాధ్యతలు స్వీకరించిన డా. విద్యా రాణి వల్కర్

**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త) :** కామారెడ్డి జిల్లా నూతన ఇంచార్జి జిల్లా వైద్య, ఆరోగ్యాధికారిగా (డీఎంహెచ్వో) డా. ఎం. విద్యా రాణి వల్కర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదల, వైద్య సిబ్బంది సమన్వయం, మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డా. విద్యా రాణి వల్కర్ తెలిపారు.



# రైటర్స్‌కు శిక్షణ కార్యక్రమం

**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రైటర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైటర్స్ తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతోపాటు రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, పోలీసు శాఖ ప్రతిష్టకు తగ్గట్టుగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో PS, సర్కిల్ ఆఫీస్, డీఎస్పీ కార్యాలయాల రైటర్స్ పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త) :** లింగంపేట మండలం ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడు నల్లమల లక్ష్మీ రాజయ్య నివాసాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం గృహరహిత పేదల సంక్షేమార్థం అమలు చేస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది లబ్ధిదారులతో సమన్వయం సాధించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇసుక, ఇటుకలు వంటి సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఇంకా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మార్కౌట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, గ్రామస్తులు కలెక్టర్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# లారీలలో లోడ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,నవంబర్ 13(డిడి9 వార్త) :** లింగంపేట మండలం ఎల్లారాం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా వరి ధాన్యాన్ని హమాలీలు సంచులలో నింపి ప్యాక్ చేస్తున్న పనిని ఆయన స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ వారితో మాట్లాడుతూ, ఎక్కడి నుండి వచ్చారో తెలుసుకున్నారు, వడ్లను త్వరగా సంచుల్లో నింపి, లారీలలో లోడ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా జరుగుతున్నాయా, పేమెంట్ కు సంబంధించిన వివరాలు సమగ్రంగా అందుతున్నాయా అని సంబంధిత అధికారుల నుంచి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.





## తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ నియామకాలు

**నిజామాబాద్, నవంబర్ 13 (డీడీ9 వార్త) :** తెలంగాణ సమాజ వికాసం, నవ తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, విస్తరించడం కోసం నిజామాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా జాగృతి కార్యకలాపాలకు కొత్త ఊపుని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.నూతన బాధ్యులు తెలంగాణ జాగృతి ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించిన నాయకత్వం, త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు సూదం రవిచందర్, అవంతి కుమార్, ఎం.ఎ. రజాక్, శ్రీనివాస్ గౌడ్ ఏలూరి, లక్ష్మీనారాయణ భరద్వాజ్, మహమ్మద్ రెహన్ అహ్మద్, తిరునగరి విజయ లక్ష్మి, పుట్టింటి నవీన్ పటేల్ అధికార ప్రతినిధులు తెలంగాణ శంకర్, ద్యావాడే సంజీవ్, శేఖర్ రాజ్, కొర్ర సంతోష్ నాయక్, తిరుపతి రాము బోధన్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ దొంత ప్రవీణ్ కుమార్, రాఘువేందర్ యాదవ్, వై. సాయిలు, నూర్ ఫతేపూర్, భవానిపేట్ శ్రీనివాస్ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కరిపె రాజు, మహమ్మద్ రెహన్ అహ్మద్, ఇరుమల శంకర్, పంచరెడ్డి మురళి, యెండల ప్రసాద్, అంబాటి శ్రీనివాస్ గౌడ్, సాయికృష్ణ నేత, షానవాజ్ ఖాన్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ బానోత్ నరేష్ నాయక్, బానోత్ ప్రేమ్ దాస్ ఆర్మూర్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ ఏలేటి నవీన్ రెడ్డి (తెలంగాణ జాగృతి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు), మనోజ్ రావు, మహమ్మద్ ఆజమ్. బాల్కొండ నియోజకవర్గ అడ్ హక్ కమిటీ సుంకెట మహేందర్ రెడ్డి, కర్నాల ధీరజ్ లు నియమితులయ్యారు. ఈ నియామకాలతో సంస్థ కార్యకలాపాలు గ్రామీణ స్థాయికి చేరి, సమాజ వికాసం కోసం యువతలో చైతన్యం పెంపొందించే దిశగా సంస్థ కృషి కొనసాగిస్తుందని తెలిపారు.